761) లలిత

ప॥ తన మేలెచూచు గాక తరుణుల యెడలను । యెనలేని మగవాని నేమనగ వచ్చును ॥

చ॥ మంతనాన నాకె నీవు మాటలాడే చోటికి । వింతది రా సిగ్గుగాదా విచారించితే ।
చెంత నీవె దెరగక చెలి నిందుకు బిల్చేవు । యెంతైనా మగవాని కెక్కుడిది తగవు ॥

చ॥ గారవాన నాకె నీవు కాగిలించకుండ గాను । మారుసతితో తొంగిచూడ గోరము గాదా ।
ఆరీతి వాకిట నుంటే ఆపె దెమ్మనేవు వీడె- । మారజపు మగవాడు ఆడికెకు లోగునా ॥

చ॥ శ్రీవేంకటేశుడ ఆకె చెయి పట్టి పెండ్లాడగా । సేవ సేయ నొకతెకు సెగ్గెము గాదా ।
యీా వల నన్నేలితివి యీాపె నాపె గూడితివి । కావరపు మగవాని కతలిట్టే కాదా ॥